# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల ప్రవర్తన నియమావళి,1964

## ANDHRA PRADESH CIVIL SERVICES (CONDUCT RULES),1964

**(జీవో ఎంఎస్ నెం. 468 జీఏడి తేది 17/04/1964)**

- **ఆంగ్లేయ ప్రభుత్వం మొట్టమొదటగా 1904 లో 'ప్రభుత్వ సేవకుల ప్రవర్తనా నియమావళి'ని రూపొందించింది.**
- **ఆంధ్రప్రదేశ్లో 1958 లో 'ప్రభుత్వ సేవకుల ప్రవర్తనా నియమావళి' అమలులోకి వచ్చింది.**

**మళ్ళీ 1964 లో జీవో ఎంఎస్ నెం. 468 జీఏడి తేది 17/04/1964 ను అనుసరిస్తూ,'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల ప్రవర్తన నియమావళి,1964' ను అమలు లోకి తీసుకురావడం జరిగింది.**

- **'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల ప్రవర్తన నియమావళి,1964' లో 29 నియమాలు వున్నాయి.**
- **భారత రాజ్యాంగంలోని 309 అధికరణ లోని నిబంధనను అనుసరించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారికి ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనను నియంత్రించడానికి అధికారం కలిగి వున్నారు.**

**Rule 1 (2) :**

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళి, 1964లోని1(2) వ నియమం అనుసరించి ఈ నియమాలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణ లోని ప్రభుత్వ ఉద్యోగులకు, రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలతో సంబంధమున్న ఉద్యోగులకు వర్తిస్తాయి.

**Rule 2 (5) :**

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళి, 1964లోని 2 (5) వ నియమం ప్రకారం ఈ నియమాలు ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కూడా వర్తిస్తాయి.
- కుటుంబ సభ్యులనగా ప్రభుత్వ ఉద్యోగి యొక్క భార్య లేదా భర్త, కుమారుడు,కుమార్తె, సవతి కొడుకు, సవతి కూతురు.....వీళ్ళు ప్రభుత్వ ఉద్యోగితో కలిసి నివసిస్తున్నా, నివశించలేకపోయినా &సంబంధీకులు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగితో కలిసి నివసిస్తున్ననూ........వీరందరూ ప్రభుత్వ ఉద్యోగి యొక్క కుటుంబ సభ్యులే.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళి, 1964 లోని 3 వ నియమం ఈ విధంగా నిర్దేశిస్తున్నది.

## *చేయవలసినపనులు (Dos) :*

**Rule 3(1) :**

1) ప్రతి ఉద్యోగి తన విధి పట్ల భక్తి భావం (DEVOTION TO DUTY) కలిగి వుండవలెను.
2) సంపూర్ణ నైతిక నిష్టత (ABSOLUTE INTEGRITY)
3) క్రమశిక్షణ (DISCIPLINE)
4) నిష్పాక్షికత (IMPARTIALITY),
5) ఔచిత్య భావన (SENSE OF PROPRIETY)
6) ఉత్తమ తీర్పు (BEST JUDGEMENT)

కలిగి వుండవలెను.

## **సంపూర్ణ నైతిక నిష్టత ( ABSOLUTE INTEGRITY)**అనగా...

- నిజాయితీ (HONESTY)
- స్వచ్ఛత (PURITY)
- ఋజుత్వం (UPRIGHTNESS)
- సమయపాలన(PUNCTUALITY)
- సత్వరత (PROMPTNESS)
- సక్రమ హాజరీ ( REGULAR ATTENDANCE)
- విధేయత (OBEDIENCE)
- పరిశుభ్రత (CLEANLINESS)
- ప్రశాంతతత &హుందా ప్రవర్తన ( QUIT & DIGNIFIED BEHAVIOUR)
- పరస్పర గౌరవం (MUTUAL COURTESY)
- అధికార సమాచారాన్ని,రహస్యాలను వెల్లడి చేయకుండా వుండడం

  (NON DIVULGENCE OF OFFICIAL INFORMATION & SECRETS)
- క్రమపద్ధతి (ORDERLINESS).

**Rule 3(1)ను ఉల్లంఘిస్తే......**

**G.O.MS No. 680GAD Dated 01/11/2008ప్రకారం,**

***Government direct that wherever CONNIVANCE(కుమ్మక్కు, రహస్య సమ్మతి), NEGLIGENCE(నిర్లక్ష్యం ), DERELICTION OF DUTY (కర్తవ్య ఉపేక్షత) is noticed, the competent authority shall take PROMPT ACTION for such MISCONDUCT (దుష్ప్రవర్తన ) as per AP CIVIL SERVICES (CCA) RULES ,1991.***

*ప్రభుత్వ ఉద్యోగులు CONNIVANCE(కుమ్మక్కు, రహస్య సమ్మతి), NEGLIGENCE(నిర్లక్ష్యం ), DERELICTION OF DUTY (కర్తవ్య ఉపేక్షత) వంటి MISCONDUCT (దుష్ప్రవర్తన) లకు పాల్పడితే, AP CIVIL SERVICES (CCA) RULES ,1991 (* **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల (సీసీఏ) నియమావళి,1991) ప్రకారం సత్వరమే శిక్షించబడుతారు.**

**7) Rule 3(B) :**

సత్వరత & మర్యాద (PROMPT & COURTEOUS)

**8) Rule 3(5) :**

తమ కింది సిబ్బందిలో**సంపూర్ణ నైతికనిష్టత (ABSOLUTE INTEGRITY)**&**విధి పట్ల భక్తి భావం (DEVOTION TO DUTY)**పెంపొందించే బాధ్యత పై స్థాయి అధికారులపై వున్నది.

అలవాటు ప్రకారం కాలాయాపన చేయడం, సరిగ్గా పని చేయకపోవడంవంటి దుర్వర్తనాలు......

**విధి పట్ల భక్తి భావం (DEVOTION TO DUTY) లేకపోవడం కిందికి వస్తాయి.**

**(G.O. MS No. 381, GAD Dated 18/12/2003)**

**Rule 6(A) :**

**రూ 10,000 దాటిన విదేశీ నిధులను స్వీకరించిన 15 రోజులలోపు తెలపాలి.**

**(G.O. MS No. 354, GAD Dated 08/08/1996)**

**10)Rule 9 Sub Rule 7 :**

- ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగంలో చేరిన వెంటనే, (చివరి గ్రేడు ఉద్యోగులు తప్ప) ఆస్తుల ప్రకటన (STATEMENT OF PROPERTY) చేయాలి.
- Rule 9 Sub Rule 7 లోని అనుబంధం 1 & 2 లో రూ 1 లక్ష దాటిన చరాస్తుల వివరాలు, ఎంత విలువైనా సరే స్థిరాస్తుల వివరాలు ప్రకటించాలి.

  (G.O. MS No. 528, GAD Dated 19/08/2008 ప్రకారం రూ 20,000 చరాస్తుల విలువను రూ 1 లక్ష కు పెంచడమైనది)

- అలాగే ప్రతి సంవత్సరం జనవరి 15 లోపల , అదే అనుబంధం 1 & 2 లో స్థిరాస్తులచరాస్తుల వివరాలుప్రకటించాలి.( Circular Memo No. 695/Ser C/2006 GAD, Dated 12/10/2006)

1) ముందస్తు అనుమతితోనే , ఎంత విలువైనా సరే స్థిరాస్తులు, రూ 2 లక్ష దాటే చరాస్తుల కొనుగోలు కానీ, అమ్మకం కానీ చేయాలి.
2) 30 రోజుల ముందుగానే అనుమతి కొరకు దరఖాస్తు చేయాలి.
3) ఒక నెల ముందుగానే, కొనుగోలుకు కానీ, అమ్మకం కొరకు కానీప్రభుత్వానికి అనుమతి కొరకు దరఖాస్తు చేస్కున్న తర్వాత, (రశీదు తప్పనిసరి), ఒక నెల లోపు అనుమతి రాకపోయినా... అమ్మకానికి, కొనుగోలుకు పాల్పడవచ్చును. (G.O. MS No. 26, GAD, Dated 20/01/1998).

11)వ్యక్తిగత జీవితంలో బాధ్యతాయుతమైన, సభ్యత,ప్రామాణికతతో కూడిన ప్రవర్తన కలిగి వుండాలి.

12 )ప్రజలకు సత్వరంగా &మర్యాదపూర్వకంగా సేవలందించాలి.

13) మధ్యాహ్న భోజన విరామ సమయంలో హుందా ప్రవర్తన కనబరచాలి.

14) రాజకీయ పక్షాల ప్రదర్శనలలో పాల్గొనకుండా వుండాలి

15) రాజకీయ తటస్థత పాటించాలి.

16) అప్పులు తీస్కొనడం, దివాలాకు పాల్పడడం లాంటి వాటికి దూరంగా వుండాలి.

17) ఏదైనా ఋణాల బకాయిల చెల్లింపులో గానీ, మిమ్మల్ని దివాలా అయినట్లు ప్రకటించడంలో గానీ వున్న న్యాయపరమైన అంశాలన్నీ దాపరికం లేకుండా ఉన్నతాధికారులకు నివేదించాలి.

## చేయకూడని పనులు (DONTs):

1) అనుచిత ప్రవర్తన కలిగి వుండరాదు (UNBECOMINGMANNER)-(Rule 3(2))

అనుచిత ప్రవర్తన(UNBECOMINGMANNER) అనగా

- అమర్యాద వైఖరి (UNMATTERLY ATTITUDE)
- అవిధేయత (INSUBORDINATION)
- హుందా ప్రవర్తన లేకపోవడం (LACK OF DECORUM)
- సోమరితనం (LAZINESS)
- అవినీతి అలవాట్లు (CORRUPT HABITS)
- బాధ్యతలను తప్పించుకోవడం (SHIRKING OF RESPONSIBILITY )

2) ప్రభుత్వ ప్రతిష్ఠతకు భంగకరమయ్యే ప్రవర్తన(DEROGATORY TO THE PRESTIGE OF THE GOVERNMENT) కలిగి వుండరాదు -(Rule 3(2))

3) తన అధికార స్థానం ఇబ్బంది పడే పరిస్థితి వచ్చునట్లు (EMBARASSMENT) ఏ ప్రభుత్వ ఉద్యోగి ప్రవర్తించరాదు -(Rule 3(3))

4) పై అధికారుల ఆదేశాలు కొరకో, వారి ఆమోదం కొరకో కారణాలు పెట్టి విధులు ఎగవేయరాదు (EVADE) - ( Rule 3(4) )

5) 14**ఏళ్లలో**పు పిల్లల చేత పనులు చేయించరాదు - ( Rule 3(6) )

**(G.O. MS No. 555, GAD, Dated 14/12/2005).**

6) భారత దేశపు సార్వభౌమ్యాధికారానికి, సమగ్రతకు ప్రతికూలమైన కార్యకాలాపాలలలో పాల్గొనరాదు , అట్టి సంఘాలలో సభ్యులుగా వుండరాదు -(Rule 3(A))

7) అధికార విధులలో అమర్యాదగా వ్యవహించరాదు -(Rule (3B)a)

8) కాలాయాపనయుక్తులకు(DILATORY TACTICS)&ఉద్దేశపూర్వకంగా కాలాయాపణకు (DELAY)పాల్పడరాదు - ( Rule 3(Bb) ) - **(G.O. MS No. 72, GAD, Dated 03/03/1998).**

9) సాటి మహిళా ఉద్యోగులతో అమర్యాదగా ప్రవర్తించరాదు - (Rule 3(C))

10) మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడరాదు -(Rule 3(C)a,b,c,)

11) అసభ్య చిత్రాలను చూపుట నేరం - (Rule 3(C)d,)

12) లైంగిక సూచికలు,సైగలు శిక్షార్హం - (Rule 3(C)e,)

(Rule 3(C))లోని నిషేధిత దుర్వర్తనములకు బాధ్యులైన వారి మీద బారత శిక్షా స్మృతి,1860 ఇతర చట్టాల ప్రకారమూ శిక్షార్హులు –

**(G.O. MS No. 322, GAD, Dated 19/12/2005).**

13) సమ్మెలు నిషేధం -(Rule 4)

- సమ్మెలలో, లేదా, అలాంటివి, లేదా, సమ్మెలకు ప్రేరణ కల్గించే వాటిల్లో పాల్గొనరాదు

14) అనుమతి లేకుండా గైర్హాజరీ కాకూడదు - (Rule 4(1))

16) అధికారిపై/ప్రభుత్వంపై వత్తిడి తేవడానికై 'నిరాహారాదీక్ష' చేయరాదు - (Rule 4(3))

17) రాజకీయ పక్షాల ప్రదర్శనలలో పాల్గొనరాదు - (Rule 5)

18) వస్తు రూపేణా, డబ్బు రూపేణా కానుకలు స్వీకరించరాదు, సేవలు పొందరాదు - (Rule 6)

**G.O. MS No. 205, GAD, Dated 05/06/1998 ప్రకారం ......**

*ఏదైనా అధికారిక పని చేయడానికి, చేయకుండా వుండడానికి ఏదైనా ప్రతిఫలం (GRATIFICATION) తీసుకున్న ట్లు నిరూపణ అయితే, అర్హతతో కూడిన తొలగింపు (REMOVAL) లేదా అనర్హతతో కూడిన తొలగింపు (DISMISSAL) శిక్షగా విధిస్తారు.*

19) చందాలు వసూలు చేయరాదు -(Rule 7)

20) అప్పులు ఇవ్వడం, తీస్కోవడం, దివాలా తీయడం (INSOLVENCY ) వంటివి నిషేధము -(Rule 8)

21) అనుమతి లేకుండా స్థిరాస్తుల, చరాస్తుల కొనుగోలు &అమ్మకం చేయరాదు - (Rule 9)

22) ప్రైవేటు వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు నిషేధము - (Rule 10)

23) ప్రైవేటు కంపెనీల నిర్వహణ, తోడ్పాటు చేయరాదు - (Rule 11)

24) ప్రైవేటు ఉద్యోగాలు చేయరాదు - (Rule 12)

25) పుస్తకాల ప్రచురణ నిషేధం - (Rule 13)

26) రహస్య పత్రాలను &అధికారిక సమాచారాన్ని వెల్లడి చేయరాదు - (Rule 14)

27) వార్తాపత్రికలతో సంబంధాలు వుండరాదు- (Rule 15)

28) ఆకాశవాణి ప్రసారాలలో పాల్గొనడం, వార్తా పత్రికలకు, వార పత్రికలకు వ్యాసాలు, వార్తలు రాయడం నిషేధం - (Rule 16)

29) ప్రభుత్వ విధానాలను, కార్యక్రమాలను, పథకాలను,చర్యలను విమర్శించరాదు- (Rule 17)

30) ఏదైనా కమిటీ, కమీషన్ &ఇతర అధికార సంస్థల ముందు సాక్ష్యం ఇవ్వడం నిషేధం - (Rule 18)

31) రాజకీయాలలో, ఎన్నికలలో పాల్గొనడం నిషేధం- (Rule 19)

32) నేరసంబంధ చర్యలను, వ్యక్తులను సమర్ధించరాదు (VINDICATION OF ACTS & CHARACTERS) - (Rule 20)

33) బంధువుల దగ్గర &బంధువుల క్రింద ఉద్యోగం చేయరాదు- (Rule 21)

అనగాశాఖ పరిధిలోని ఉద్యోగాల పట్ల బందు ప్రీతి కలిగియుండరాదు. వారసత్వం ఉద్యోగాలకు సిఫారసు చేయరాదు.(No Nepotism)

34)ప్రైవేటుసంస్థలలో కుటుంబ సభ్యలకు ఉద్యోగాలు నిషేధం - (Rule 22)

ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలలో బంధువులు భాగస్వాములుగా ఉన్న ఎడల కుటుంబ సభ్యులను ఉద్యోగులుగా చేర్చరాదు.

35) తన అధికార హోదాను  తన కొరకు, తన బంధువుల కొరకు, తన మీద ఆధారపడ్డ వాళ్ళ కొరకు ఉపయోగించరాదు- (Rule 23)

36) తన స్వప్రయోజనాలకై, తన ఉన్నతాధికారులపై వత్తిడి తీసుకొనరాదు, పలుకుబడిని ఉపయోగించరాదు(INFLUENCING AUTHORITIES FOR FURTHERANCE OF INTERESTS- (Rule 24)

37) రెండవ వివాహం (BIGAMY) చట్టవిరుద్ధంగా చేసుకొనరాదు- (Rule 25)

38) వరకట్నం ఇవ్వడం, తీసుకొనడమూ రెండూ నిషేధమే-
(Rule25A)(వరకట్న నిషేధచట్టం, 1961)

39) మత్తపానీయాల సేవనం నిషేధము.బహిరంగ ప్రదేశాల్లో మత్తు పదార్థాల సేవనం చేయరాదు- (Rule 26)

40) ఇతరులకు తమ యూజర్ ఐడి &పాస్ వర్డ్ ఇవ్వరాదు